క్లుప్తంగా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



మాక్లూర్: ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాల్సి ఉంటున్నందున రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అమలు చేయాలన్నారు. ఈ బాధ్యత రేవంత్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బి రమణరావు, మాక్లూర్ మాజీ సర్పంచ్ అశోక్‌రావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోకాహైమద్, తాజోద్దీన్, అంజయ్య, దగ్గల సాయిలు, రశీద్, గంగారాం పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



రెంజల్(బోధన్): మండలంలోని దండిగుట్ట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంపీడీవో కమలాకర్‌రావు బ్యాగులను పంపిణీ చేశారు. రెంజల్ ఎంపీడీవోగా పని చేసి రిటైర్డ్ అయిన గోపాలకృష్ణతో పాటు అదే పాఠశాలలో హెచ్‌ఎం పని చేసి రిటైర్డు అయిన శోభారాణిలు పాఠశాలకు సేవాభావంతో బ్యాగులను ఎంపీడీవో చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఏపీవో రమణ, పాఠశాల హెచ్‌ఎం మాణిక్యంతో పాటు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



మాక్లూర్: మండలంలోని అడివి మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను సోమవారం వీడీసీ సభ్యులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు నూనే హర్షిత, పాల్దె రిషి యశస్వినిలను పాఠశాల ప్రాంగణంలో వీడీసీ సభ్యులు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాబు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగోనే సంతోష్, క్యాషియర్ బి శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రేపు బోధన్‌లో సభ



బోధన్ : వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 16న బోధన్‌లో అంబేడ్కర్ చౌరస్తాలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వివిధ పార్టీల మైనారిటీ నాయకులు, పలువురు మత పెద్దలు తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రాంతంలో గల ఓ ఫంక్షన్ హాల్ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి వారు మాట్లాడారు. సభకు ఆలిండియా ముస్లీం పర్సనల్ లా బోర్డు ప్రెసిడెంట్ ఖాలేద్ సైపూల్లా రహ్మాన్ బేగ్, ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, స్థానిక ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షుడు అబిద్ ఫారూఖీ, ప్రోగ్రాం కన్వీనర్ ముఫ్తీ ఆతీక్, ముఫ్తీ జబేర్, ఇమామ్ లాయక్ కాశ్మీ, బాకీద్ మౌలానా, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ హబీబ్ ఖాన్, సీనియర్ నాయకుడు ఎంఏ షమీ, నాయకులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివి ఉత్తమ మార్కులు సాధించిన సైని అనే విద్యార్థినికి సోమవారం గోర్తీశ్వర ట్రస్టు ఆధ్వర్యంలోఆర్థిక సహాయం అందజేశారు. సైని గతేడాది పదో తరగతిలో 584 మార్కులతో జిల్లాలో మూడో ర్యాంకును సాధించింది. ఈ మేరకు గోర్తీశ్వర ట్రస్టు వ్యవస్థాపకులు ఉషాబాల పవన్‌కుమార్ రూ. 25 వేల ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ఈఆర్థిక సహాయాన్ని నిజామాబాద్ జిల్లా ట్రస్టు బాధ్యులు పాట్కూరి తిరుపతి రెడ్డి, సలహదారు ఎండీ నాజర్‌ల చేతుల మీదుగా అందజేశారు. హెచ్‌ఎం సంతోష్, సౌని తల్లిదండ్రులు లత, నరహరి, టీచర్లు పాల్గొన్నారు.

బల్దియాకు ఆదాయం సమకూరేదెలా..

- బోధన్‌లో ముగిసిన 25 ఏళ్ల మున్సిపల్ కాంప్లెక్స్ లీజు గడువు
- నెలలు గడుస్తున్నా ఊసే లేని రీ టెండర్



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ అంబేడ్కర్ చౌరస్తాలో మున్సిపల్ కాంప్లెక్స్ లీజు గడువు 2025 మార్చి 31 నాటికి ముగిసింది. సదురు మున్సిపల్ దుకాణ సముదాయాలకు రీటెండర్ నిర్వహించాల్సి ఉండగా నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఊసే లేకుండా పోయింది. బల్దియాకు ఆదాయం సమకూర్చేందుకు 1998లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఐడీఎస్‌ఎమ్‌టీ స్కీం నిధులతో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాతో పాటు, పాత బస్టాండ్‌లోని వీక్లీ మార్కెట్‌లో రూ. కోట్లు వెచ్చించి 72 దుకాణ సముదాయాలను నిర్మించింది. అంబేడ్కర్ చౌరస్తాలో నిర్మించిన దుకాణ సముదాయాలతో పాటు వీక్లీ మార్కెట్‌లో ఉన్న దుకాణ సముదాయాలను టెండర్ ప్రాతిపాదికన లీజుకు ఇచ్చారు. అంబేడ్కర్ చౌరస్తాలో 30 దుకాణ సముదాయాలు ఉన్నాయి. కింది భాగంలో 26 దుకాణాలకు టెండర్ ప్రాతిపాదికన 25 సంవత్సరాల పాటు లీజుకు అప్పగించారు. పైభాగంలో గల 4 దుకాణాలు ఉన్నాయి. ఇందులో మెప్మా కార్యాలయం కొనసాగుతుంది. దుకాణ సముదాయాల్లోని ఒక్కో దుకాణం అద్దె రూ. 2 వేల నుంచి ప్రారంభమై ప్రస్తుతం రూ. 7,529 వసూలు చేస్తున్నారు

దుకాణాలను ఖాళీ చేయించాలి : ఎమ్మెల్యే

బల్దియాకు ఆదాయం సమకూర్చడానికి నిర్మించిన దుకాణాలకు నామ మాత్రపు అద్దెను చెల్లించి, లీజుదారులు అధిక అద్దెను వసూలు చేస్తున్నారని ఇటీవల మున్సిపల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి వచ్చింది. ఈ దుకాణాల్లో సబ్ లీజుదారులే అధికంగా ఉన్నారని, తక్షణమే దుకాణాలను పోలీసుల సహాయంతో నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించాలని ఎమ్మెల్యే బల్దియా అధికారులకు సూచించారు.

సబ్ లీజుదారులే ఎక్కువ..

టెండర్ ప్రక్రియలో దుకాణలను పొందిన యజమానులు బల్దియా నిర్ధారించిన అద్దెను చెల్లించి 'లీజు యజమానుల నుంచి అద్దె నెలకు రూ. 18 వేల నుంచి 20 వేల వరకు వసూలు చేసుకుంటున్నారు.

లీజు ముగిసిన దుకాణాలను ఖాళీ చేయిస్తాం

బల్దియా ఆదాయం పెంచడానికి ఎమ్మెల్యే సూచనలను పాటిస్తాం. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిర్మించిన దుకాణాలలో లీజు ముగిసిన దుకాణాలను త్వరలో పోలీసుల సహాయంతో ఖాళీ చేయిస్తాం.

– జాదవ్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్

ఆశావహుల ఎదురు చూపు..

అంబేడ్కర్ చౌరస్తాలో 26 దుకాణాల లీజు గడువు మార్చి 31తో ముగిసింది. లీజు గడువు ముగిసిన దుకాణ సముదాయాలకు తిరిగి టెండర్‌లు నిర్వహించి, టెండర్లో దక్కించుకున్న వారికి అప్పగిస్తారని ఆశావహులు ఎదురు చూస్తున్నారు.

నేటి చిత్రం



పొంచి ఉన్న ప్రమాదం

రెంజల్: ఎడపల్లి మండలం జాన్కంపేట్–పోచారం గ్రామాల మధ్య అలీసాగర్ ఎత్తిపోతల 3వ స్టేజీ పంప్‌హౌస్ వద్ద ప్రమాదం పొంచి ఉంది. నిజామాబాద్–బోధన్ ప్రధాన రహదారిపై పంప్‌హౌస్ వద్ద రోడ్డు కోతకు గురై భారీ గుంత ఏర్పడింది. వాహనదారులు గుర్తించక ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉంది. – లింగం, ఎడపల్లి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి





కోటయ్య క్యాంపులో భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పోచారం, మధ్యాహ్న భోజనం తింటూ..

వర్ని : ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారంలో నాణ్యత లోపిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. వర్ని మండలం కోటయ్య క్యాంపులో ఎస్సీ బాలికల వసతి గృహం, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, సత్యనారాయణపురంలోని బాలికల హైస్కూల్‌ను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు, సరుకుల నిల్వ, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అనంతరం వర్ని మండల కేంద్రంలో చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్, వర్ని మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పనిని బట్టి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఎంఈవో సాయిలు, ఏఎంసీ చైర్మన్ సురేశ్ బాబా, పీసీసీ డెలిగేట్ రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ తదితరులున్నారు.

విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

రుద్రూర్ : విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) శివారులో గల మోడల్ స్కూల్‌ను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో వంట గదిని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే తిన్నారు. పాఠశాల సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సోలార్ ప్లాంట్‌కు సంబంధించిన పరికరాలు సిద్ధంగా ఉన్నందున వెంటనే బిగించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పాఠశాల ప్రిన్సిపాల్ చెన్నప్ప, వర్ని ఎంఈవో సాయన్న, ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా, పాఠశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సీజనల్ వ్యాధుల నివారణపై ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో నిర్వహించిన సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాధులు ఎలా వ్యాపిస్తున్నాయో, వాటి నివారణ కు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేయించాలని, దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలన్నారు. మెడికల్ ఆఫీసర్ ఫిర్దోస్‌ఫాతిమా, సీహెచ్‌వో ప్రదీప్, సబ్‌యూనిట్ అధికారి సాయి, హెల్త్ అసిస్టెంట్, శానిటరీ ఎస్సై సురేష్, మున్సిపల్ వార్డు అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక

ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతోంది. సోమవారం పట్టణంలోని 27వ, 30వ వార్డులలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మున్సిపల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని, సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరి ఎస్సై సురేష్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమాళి, వార్డ్ ఆఫీసర్ నీలిమ, శానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్ ట్రాక్టర్ల డ్రైవర్లూ జాగ్రత్త



రెంజర్లలో కేజ్‌వీల్ ట్రాక్టర్ తీసుకెళ్తున్న రైతు

బాల్కొండ : కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు తారు రోడ్డుపై వెళ్తే రోడ్డు ధ్వంసమయ్యే అవకాశం ఉంది. దీంతో బాల్కొండ మండలంలో అధికారులు, గ్రామాల్లో వీడీసీలు గట్టి చర్యలు చేపడుతున్నారు. రోడ్లపై కేజ్‌వీల్స్‌తో వెళ్తే గ్రామస్తులే పోలీసులకు సమాచారం అందిస్తూ పట్టిస్తున్నారు. కేజ్‌వీల్ ట్రాక్టర్ తిప్పితే గ్రామాల్లోనే రూ. 5 వేల జరిమానా విధిస్తున్నారు. దీంతో ట్రాక్టర్ యజమానులు కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌ను మరో ట్రాక్టర్ గొర్రుపై తీసుకెళ్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా కేజ్‌వీల్స్ కోసం బండ్లను తయారు చేయించారు.

ప్రమాదకరంగా డ్రెయినేజీ

బాల్కొండ: మెండోరా మండలం దూదిగాం వద్ద జాతీయ రహదారి 44 పక్కన గల హైవే అథారిటీ నిర్మించిన డ్రెయినేజీ ప్రమాదకరంగా ఉంది. జాతీయ రహదారి మరియు దూదిగాం గ్రామ అప్రోచ్ రోడ్డు మధ్యలో ఎలాంటి రక్షణ గోడలు లేకుండా డ్రైయినేజీ ఉంది. దీంతో ప్రమాదం పొంచి ఉంది. హైవే అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు.



వ్యవసాయ కూలీలకు డిమాండ్



వరి నాట్లు వేస్తున్న కూలీలు

ఆర్మూర్: రైతులకు వ్యవసాయ కూలీల ఖర్చు భారంగా మారుతోంది. వరి నాట్ల సమయంలో వ్యవసాయ కూలీలు తమ కూలీలను ఇష్టానుసారంగా పెంచేయడంతో తప్పని పరిస్థితుల్లో వారు అడిగిన మొత్తాన్ని చెల్లించి పనులు చేయించుకుంటున్నారు. మహిళ కూలీలకు రూ.500, మగ కూలీలకు రూ.1000, అదనంగా ఆటో చార్జిలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో కొందరు ఆర్మూర్ ప్రాంత రైతులు బీహార్, మహారాష్ట్రలకు చెందిన కూలీలకు ఎకరానికి రూ.4,600 చెల్లిస్తూ నాట్లు వేయించుకుంటున్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల పదోన్నతులకు కృషి చేస్తాం



మాట్లాడుతున్న దామోదర్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు కృషి చేస్తానని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి, కిషన్, మాజీ అధ్యక్షుడు టీ లక్ష్మణ్, మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలందర్, ఆర్మూర్ రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇట్టం గోపాల్, సంగెం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్(బోధన్): పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని నీలా హైస్కూల్‌లో జిల్లా మాజీ అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ ప్రారంభించారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, తదితరులుపాల్గొన్నారు.



కల్లెడిలో చెక్కులను అందిస్తున్న బీజేపీ నాయకులు,



ముప్కాల్‌లో..

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

మాక్లూర్/బాల్కొండ : మండలంలోని కల్లెడి గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం బీజేపీ నాయకులు అందించారు. గ్రామంలోని ఆరుగురు బాధితులకు మంజూరైన రూ.75,000 చెక్కులను అందజేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేష్, నరేంధర్, అశోక్, సాయికుమార్, అరుణ్ పాల్గొన్నారు. అలాగే ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందించారు. నలుగురు బాధితులకు రూ.89 వేల చెక్కులు మంజూరు కాగా అందించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాములు, గోపి, మల్లారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు



రుద్రూర్: ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేందర్ నాయక్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల స్థల పరిశీలనకు సోమవారం మండలంలోని అక్బర్‌నగర్ గ్రామానికి తహసీల్దార్ వచ్చారు. ఈ సమయలోనే జేసీబీతో గుట్ట ప్రాంతాన్ని చదును చేసి వరద కాలువను పూడ్చివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బందిని పిలిపించి ప్రభుత్వ స్థలంగా బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని సాగు నీటి, వరద కాలువను మూసివేస్తే సహించబోమని హెచ్చరించారు.

బీఎల్‌వోలకు శిక్షణ

బోధన్: పట్టణ కేంద్రంలోని సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో బోధన్ నియోజకవర్గం పరిధిలోని సాలూర, ఎడపల్లి మండలాల బీఎల్‌వోలకు ఓటరు జాబితా ప్రీ రివిజన్‌పై శిక్షణ నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్ బీఎల్‌వోల విధులు, బాధ్యతలను వివరించారు.

జీపీ కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించాలి



కమ్మర్‌పల్లి: గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి సత్తెక్క డిమాండ్ చేశారు. సోమవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యూలర్ చేసి నెలకు రూ.26 వేల జీతం చెల్లించాలన్నారు. నాయకులు బి. అశోక్, కిషన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం టీబీ ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా టీబీ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా టీబీ సూపర్‌వైజర్ సోమశేఖర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ వైద్యపరీక్షలను మున్సిపల్ కమిషనర్ రాజు పర్యవేక్షించారు. టీబీ నియంత్రశాఖ అధకారులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక కావడంపై హర్షం



రుద్రూర్: కోటగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి పి. గౌతం కృష్ణ జవహర్ నవోదయకి ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కోటగిరి ఎంఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుర్చీల వితరణ



బోధన్: సేవ చేసే గుణం అలవర్చుకోవడం గొప్పదని బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ అన్నారు. ధర్పల్లి మండలానికి చెందిన మైత్రివనం మిత్రబృందం సభ్యులు సోమవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జీసీ)కు ఉచితంగా సుమారు రూ.25 వేలు విలువ చేసే 16 కుర్చీలను వితరణ చేశారు. ఈకార్యక్రమానికి టౌన్ సీఐ, ట్రాన్స్‌కో ఏఈ నాయిని కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం బాలచంద్రం, పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యుడు ఎంబెల్లి శంకర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖైరాన్, గంగాధర్, మైత్రివనం బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు రామాలయం, అయ్యప్ప ఆలయం, దుర్గామాత, హనుమాన్ ఆలయాల్లో పూజలు చేపట్టారు. అనంతరం నందీశ్వర మహరాజ్ సమక్షంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించారు కార్యక్రమంలో సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంత మంజుల, చరణ్ రెడ్డి, జిమ్మిరవి తదితరులు పాల్గొన్నారు.



నిధులు మంజూరు చేయండి



పెర్కిట్/నందిపేట్ : ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు సోమవారం పెర్కిట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నందిపేట శ్రీ కేదారీశ్వర ఆశ్రమం ప్రాంగణంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని, చింరాజ్‌పల్లి లక్కంపల్లి గ్రామాల గుండా తల్వేద గ్రామం వరకు రోడ్డు వెడల్పు కోసం నిధులు మంజూరు చేయాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మగ్గిడి లిఫ్ట్ కమిటీ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ తాడుశెట్టి సుమన్, వీడీసీ సభ్యులు, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు సక్కరి, ఉపాధ్యక్షులు ముత్యం, కోశాధికారి మూడ మల్లేష్, కార్యదర్శి వినయ్ తదితరులు పాల్గొన్నారు.